నేటి దినపత్రిక
సూర్య
శనివారం
10 ఫిబ్రవరి
2024
పేజీలు 8
పల్నాడు
జిల్లా







## చారిత్రక ప్రసిద్ధి

# మన కొండవీడు

**నేడు కొండవీడు కోట ఉత్సవాలు**

**నరసరావుపేట మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లాలో చారిత్రక ప్రసిద్ధి చెందిన పలు ప్రాంతాలు ఉన్నాయి. వీటిల్లో ఆంధ్ర గోల్కొండగా ప్రసిద్ధి చెందిన కొండవీటి కోటను ఒకసారి చూడవలసిందే. చారిత్రక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ 'కొండవీటి ఫేస్ట్ -2024' పేరుతో ఈనెల 10, 11 తేదీల్లో కొండవీటి కోట ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతం ప్రస్తుతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెంది ఉంది. ఈ ఉత్సవాల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, పర్యాటకులను ఆకర్షించే విధంగా అనేక వినూత్న కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పిల్లలను ఆహ్లాద పరిచే విధంగా హెలికాప్టర్ రైడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**చరిత్ర**

ఈ కొండవీడు కోట ప్రాచీన చరిత్ర, ప్రకృతి సంపదలకు నిలువెత్తు సాక్ష్యం. 1700 అడుగుల ఎత్తు ఉన్న ఈ కొండ శత్రు దుర్భేద్యంగా ప్రఖ్యాతి

**మిగతా 3వ పేజీలో**













## సంక్షేమం, అభివృద్ధి

# ప్రభుత్వానికి రెండు కళ్ళు

- అభివృద్ధికి చిరునామా దాచేపల్లి నగర పంచాయతీ
- నివేశిత స్థలాలు ఇవ్వడంలో రికార్డ్ సృష్టించిన దాచేపల్లి
- మూడు మాసాల్లో మళ్ళీ వస్తున్నాం.. ప్రజలకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే కాసు
- జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీ

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

సంక్షేమం, అభివృద్ధి వైసిపి ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని, అవి నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడంలో దాచేపల్లి నగర పంచాయతీ రికార్డు సృష్టించింది అన్నారు. సుమారు పదివేల గృహాలు ఉంటే ఇల్లు లేని వాళ్ళు 50 శాతం మంది ఉన్నారన్నారు. వారందరికీ ఇలా పట్టాలు

**మిగతా 3వ పేజీలో**

## వాస్తవాలను వక్రీకరించిన

# ఎమ్మెల్సీ జంగా

- ఆయనకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించింది
- 2019 ఎన్నికల ముందు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారు
- శాసనమండలిలో ' ప్రభుత్వ విప్ ' గా నియమించారు
- ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కార్యక్రమాలకు పిలిచినా రాలేదు
- నియోజకవర్గంలో బీసీలకు సముచిత గౌరవం నేటికీ కొనసాగుతుంది
- విలేకరుల సమావేశంలో వైసిపి నేతలు

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

గురజాల నియోజకవర్గంలో అన్ని వర్గాలకు సముచిత గౌరవం దక్కుతుందని, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కావాలనే వాస్తవాలను వక్రీకరిస్తున్నారని వైసిపి నేతలు వ్యాఖ్యానించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారి మేరకు పేర్కొన్నారు. గురువారం రాత్రి జంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వాస్తవాలను వక్రీకరించి

**మిగతా 3వ పేజీలో**



# ఈ నెల 16వ తేదీన గ్రామీణ బంద్ పారిశ్రామిక సమ్మెలను జయప్రదం చేయండి

## జాతీయ రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఐక్యవేదిక



వినుకొండ, మేజర్‌న్యూస్

జాతీయ రైతు సంఘాల, కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 16వ తేదీన గ్రామీణ పారిశ్రామిక బందును జయప్రదం చేయాలని రైతు కార్మిక సంఘాల నేతలు పిలుపు నిచ్చారు. వినుకొండ పట్టణంలో శివయ్య భవన్లో జరిగిన రైతు కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి దేశ ప్రజలు ఎంతో కష్టపడి పైసా పైసా కూడబెట్టిన ధనం కేంద్రానికి కట్టిన పన్నులతో గత ప్రభుత్వాలు వివిధ రంగాల ప్రభుత్వ రంగ సంస్థలను, అనేక రంగాల పారిశ్రామిక సంస్థలను పరిశ్రమలను గనులను ఓడరేవులను వైమానిక రంగాన్ని రైల్వే లను టెలికామ్ రంగాన్ని భీమారంగాన్ని గతంలోని ప్రభుత్వాలు నిర్మిస్తే నరేంద్ర మోడీ అధికారంలో ప్రభుత్వం ఒక్క ప్రభుత్వ రంగ సంస్థనైనా నూతనంగా నిర్మించకపోగా దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను మన రాష్ట్రంలోని విశాఖ స్టీల్ పరిశ్రమ తో సహా అన్నిటినీ కూడా కార్పొరేట్ దిగ్గజాలైన అంబానీ ఆదానిలకు కట్టబెట్ట చూస్తున్నారని అధిక ధరలను మోపి పెట్రోల్ డీజిల్ గ్యాస్ లాంటి సామాన్యులు వాడుకునే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజల వెన్ను విరిచి దేశ ప్రజలను వంచిందని విపరీతంగా పన్నుల భారాలను వేసి ప్రజలను మోసం చేసిందని మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని తిరుమల దేవుని సాక్షిగా ప్రమాణం చేసి ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా పంగనామాలు పెట్టి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి మోసం చేశారని నరేంద్ర మోడీని ఎదిరించలేని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిసారి ఢిల్లీ వెళ్లి నరేంద్ర మోడీ కాళ్లు మొక్కి వస్తున్నారని ఈ రాష్ట్రానికి తలవంపుల వంటిదని సిగ్గుచేటు అయిన విషయమని వారు తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు కూడా నరేంద్ర మోడీకి సలాంబులంటూ గులాములు అవుతున్నారని ఇది రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని వారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ పరిశ్రమలు గనులను కాకుండా వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలనే కుట్రతో మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చిందని సంవత్సరం పైబడి 550 రైతు సంఘాలు ఫెడరేషన్లు యూనియన్లు ఢిల్లీ నడిబొడ్డున కేంద్రంపై పోరాడి తే ఆ పోరాటానికి తలవగ్గిన నరేంద్ర మోడీ మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుందని ఆనాడు రైతు సంఘాలకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని ఈ నేపథ్యంలో దేశంలోని జాతీయ రైతు మోర్చా ఐక్య సంఘాలు కార్మిక సంఘాలు అందరూ కలిసి దేశవ్యాప్తంగా ఈనెల 16వ తేదీన పారిశ్రామిక సమ్మెను గ్రామీణ బందును నిర్వహించాలని పిలుపునిచ్చారని ఈ నేపథ్యంలో మన వినుకొండ లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాట్లాడిన వక్తులందరూ పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశానికి ఏఐటియుసి వినుకొండ ఏరియా ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా సమావేశంలో మాట్లాడిన వారిలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి, పూర్వ ఏఐటియుసి కార్మిక సంఘ నాయకులు ఏ.మారుతి వరప్రసాద్, రైతు సంఘ రాష్ట్ర నాయకులు టి. ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, సిఐటియు నాయకులు హనుమంత రెడ్డి,బి. వెంకటేశ్వర్లు, ముని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ కార్మిక నాయకులు ఆర్కే నాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్న, మున్సిపల్ కార్మికులు సంపెంగుల రాజు, పచ్చి గొర్ల ఏసు, మాల మహానాడు నాయకులు ఏఐసీసీ టు యు నాయకులు ఫిరోజ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఆర్. వందనం, సాంబయ్య,కె. మల్లికార్జున తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## యావత్ భారతదేశం గర్వించదగ్గ మహానాయకుడు "పీవీ"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

యావత్ భారతదేశం గర్వించదగ్గ మహానాయకుడు, బ్రాహ్మణ ముద్దుబిడ్డ, తెలుగుజాతి అణిముత్యం, భారత ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారత మాజీ ప్రధానమంత్రి పి వి నరసింహారావుకు కేంద్రప్రభుత్వం భారతరత్న బిరుదును ప్రకటించడం అత్యంత ఆనందదాయకమని సత్తనపల్లి డివిజన్ బ్రాహ్మణ ఐక్యవేదిక పేర్కొంది. కేంద్రప్రభుత్వానికి బ్రాహ్మణ ఐక్యవేదిక సత్తెనపల్లి డివిజన్ అధ్యక్షులు పెద్దింటి ఫణి కృష్ణ, సెక్రెటరీ కొడవటికంటి నాగ పార్వతయ్య, కోశాధికారి అంపిరాయిని రాజశేఖర్, ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ గుండ్లపల్లి శ్రీధర్, బెల్లంకొండ నరసింహారావు, వేదాంతం తేజ, గుండవరపు అమర్నాథ్, మామిళ్ళపల్లి బాల ధ్రువ కుమార్, వేదాంతం రామకృష్ణ చార్యులు, మోతే పురుషోత్తం శర్మ, కోనంకి మారుతి, మంచి కం టి వెంకటేశ్వరరావు, విజయ రామారావు, రాజశేఖర్, సాదు శివ ప్రసాద్ నారాయణ, లక్ష్మీనారాయణ, విశ్వనాథ్ తులసి కృష్ణ బట్టర్ ,సంపత్ కుమార్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఉన్న పీవీ నరసింహారావు విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## న్యాయవాదులకు సంఘీభావం తెలిపిన "కన్నా"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణం నందు ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం 2023 రద్దుకై పోరాడుతున్న సత్తెనపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులకు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు, చిలుక చంద్రశేఖర్ పర్యవేక్షణలో 4వ రోజు దీక్షా శిబిరం నిర్వహించారు. న్యాయవాదులు అనుమోలు జయరామ్, దుగ్గినేని బాపయ్య చౌదరి, పూజల వెంకట కోటయ్య, సర్వేపల్లి సీతయ్య, ఉల్లం మధు, షేక్ నాగులా, తవ్వ హరినాథ్, బత్తుల జయ ప్రకాష్, పగడాల వర్మ దీక్షలో పాల్గొన్నారు. సంఘీభావం తెలిపిన న్యాయవాదులు దేవినేని దస్తగిరి రావు, నరిశేటి వేణుగోపాల్, మర్రి వెంకట సుబ్బారెడ్డి, బత్తుల ఆదినారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, గంగూరి అజయ్ కుమార్, కొల్లా వెంకటేశ్వరరావు, సంగీత రావు, తెలుగుదేశం - జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బంగారు బాల్యాన్ని నులి పేస్తున్న నులిపురుగులు



నూజెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ నులిపు రుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమమును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ములకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఆయుష్ వైద్యాధికారి ఆర్ శ్రీనివాస్ ఈ కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందించడం తల్లిదండ్రుల కర్తవ్యం. భవిష్యతుల్లో పిల్లలు ఆరోగ్యవంతులుగా తయారైతేనే వారిలో నైపుణ్యాభివృద్ధి పెంపొందుతుంది. పిల్లల్లో పోషకాహార లోపం,రక్తహీనత తగ్గించడం, శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పాటునం దించాలి. అపరిశుభ్రతతోనే నులిపురుగులు పిల్లలకు సంక్రమిస్తాయి. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయి. చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలి. గోర్లు పెరిగినప్పుడు వాటిని కత్తిరించుకోవాలి. అలా చేయకపోవడం వల్ల వాటిలో మట్టి చేరి అనారోగ్యానికి కారణమవుతారు. అలాగే పరిశుభ్రమైన నీరు తాగాలి. బహిరంగ ప్రవేశాల్లో మల విసర్జన చేయడం వల్ల నులిపురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి. మొదటి సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు వారిలో నులిపురుగులు ఉంటే వారిలో అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. కావున అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని పిల్లలలో సాధారణంగా మూడు రకాల నులిపురుగులు కనబడే అవకాశం ఉంది. ఏలిక పాములు, నులి పురుగులు, కొంకి పురుగులు ఉంటాయి. వీటిని నిర్మూలించేందుకు అల్బెండజోల్ మాత్రలు వేసుకో వాలి. 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలు 400ఎంజీలో సగం 200 ఎంజీ మాత్రను వేసుకోవాలి. మిగతా వారు 400 ఎంజీ మాత్రను వేసుకోవాలి. మాత్రను బాగా నమలాలి. భోజనం తర్వాత వేసుకోవచ్చు. మాత్రలు వేసుకున్న ఒకో రోజు లేదా రెండు రోజుల్లో నులిపురుగులు ఉన్నట్ల యితే మల విసర్జన ద్వారా పురుగులు బయటకు వెళ్తాయి. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర వ్యాధుల కు మందులు వాడుతున్న వారు వేసుకోకూడదు. నులిపురుగులు ఉన్నవారు మాత్రలు వేసుకుంటే వికారం, వాంతులయ్యే అవకాశం ఉంది. స్వల్పం గా జ్వరం వచ్చే అవకాశ ముంది. దాని వల్ల భయ పడాల్సిన అవసరం లేదని వైద్యులు పేర్కొంటు న్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి అనిత, ప్రధానోపాధ్యాయులు రావినూతల రంగా రావు, ఉపాధ్యాయులు పానకాల రెడ్డి, హేమలత, ANM మహాలక్ష్మి,ఆశా కార్యకర్త సలోమి ఆయుష్ సిబ్బంది లీలావతి,గంగమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పదవ తరగతి స్టడీ మెటీరియల్ అందజేత



వినుకొండ, మేజర్‌న్యూస్

గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినుకొండ మండలం చీకటిగల పాలెం ఏపీ మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 100 మందికి స్టడీ మెటీరియల్ అందజేశారు . కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి ఎల్ డి ఏ జిల్లా చైర్మన్ లగడపాటి వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని స్కూల్ కి రాష్ట్రానికి మంచి పేరు తెచ్చేలాగా చదవాలని కోరారు. గంగినేని ఫౌండేషన్ అధ్యక్షులు గంగినేని రాఘవ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలంటే ఈ మెటీరియల్ ను శ్రద్ధతో మనస్ఫూర్తిగా చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు డిసి చైర్మన్ సోమేపల్లి. బ్రహ్మయ్య, వీరగంధం. ప్రశాంత్, ఏడుకొండలు, మరియు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగింపు: జగ్గారావు



ఈపూరు, మేజర్‌న్యూస్

ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో వైసిపి నాయకులు టిడిపి సానుభూతిపరుల ఓట్లను అన్యాయంగా తొలగిస్తున్నారనిపల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు అన్నారు. మండల టిడిపి నాయకులతో కలిసి శుక్రవారం తాసిల్దార్ బి దిలీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ ఫారం 7 దరఖాస్తు చేసి గుంపు గుత్తిగా ఓట్లను తొలగిస్తున్నారని,బిఎల్వోలు కనీసం ప్రాథమిక విచారణ కూడా చేయకుండా ఓట్లు తొలగిస్తున్నారన్నారు. గ్రామాల్లో ఉపాధి కరువై పట్టణాలకు వలస వెళ్లిన తెలుగుదేశం సానుభూతిపరులు ఓట్లను తొలగిస్తున్నారని ఆయన తెలియ జేసారు. ఎంత ప్రయాసపడినా ఎన్ని తప్పుడు పనులు చేసిన వైసిపి కి ఓటమి తప్పదు అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు తిరుమల శెట్టి బాలయ్య,గన్నమనేని వెంకయ్య,బెల్లంకొండ సైదులు, అయినాల కోటేశ్వరరావు,కాటం కోటేశ్వరరావు,గోనుగుంట్ల శ్రీనివాసరావు, నందిగం అప్పారావు,బొల్లా సుబ్బారావు తదితరులు వున్నారు.

## సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చామన్నారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. ఇదిలా ఉండగా, గత ప్రభుత్వాలకు భిన్నంగా వైసిపి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు చేరువ చేసిందన్నారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల అందించిన ప్రభుత్వానికి మళ్లీ మద్దతు ఇవ్వాలని కోరారు. ఇళ్ల పట్టాలు మంజూరు చేయడమే కాకుండా, వారు ఇల్లు కట్టుకునే విధంగా ప్రభుత్వం నుంచి 2 లక్షల రూపాయలు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మహిళల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి వారి ఆర్థిక స్వావలంబన కూడా నిధులు విడుదల చేశారన్నారు. డ్వాక్రా రుణమాఫీ దగ్గరనుంచి అనేక పథకాలలో మహిళలకు తోడుగా నిలిచారన్నారు. మహిళ అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రికి మళ్లీ మీ చేయి అందించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చేయడమే కాకుండా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను దీవించాలని ఆయన మహిళలను కోరారు. మరో ఐదేళ్లు మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. మహిళలు తలుచుకుంటే ప్రభుత్వాన్ని నిలబెట్టవచ్చు.. దించవచ్చు అన్నారు. మహిళా అభ్యున్నతి కోసం పాటుపడుతున్న వైసిపి ప్రభుత్వాన్ని మళ్లీ గద్దెనెక్కించే బాధ్యత మీ మీదనే ఉందన్నారు.

**ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు**

సమాజంలోని వివిధ సమస్యలను, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను ప్రభుత్వానికి తెలియజేసి వాటి పరిష్కారంలో వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు అమోఘం అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ముందుకు వచ్చింది అన్నారు. ఇందులో భాగంగా దాచేపల్లిలో పనిచేస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులకు అక్రిడేషన్‌తో పని లేకుండా అందరికీ పట్టాలిచ్చామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి విలేకరులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, వైస్ చైర్మన్ ఖాదర్ బాషా, 11వ వార్డు కౌన్సిలర్ గురువులు, మునగ నిమ్మయ్య, బుర్రి విజయకుమార్ రెడ్డి, వైసిపి ఎగ్జిక్యూటివ్ నెంబర్ మందపాటి రమేష్ రెడ్డి, వైసిపి నేతలు వేముల శ్రీహరి, కోల జంపాల్ రెడ్డి, షేక్ సైదా, కొప్పుల కృష్ణ, దాచేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వినుకొండ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలను వక్రీకరించిన ఎమ్మెల్సీ జంగా

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారన్నారు. పార్టీ గౌరవం ఇవ్వలేదని, తనకు అవమానం జరుగుతుందని ఎమ్మెస్ జంగా కృష్ణమూర్తి చెప్పటం బాధాకరమన్నారు. 2019 ఎన్నికలకు ముందే వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ పదవి నుంచి గౌరవించారన్నారు. రాష్ట్రంలో ఎంత మంది ఉన్నా ఆ పదవి ఆయన గౌరవాన్ని నిలపాలని ఎమ్మెల్సీ పదవి ఇచ్చారన్న విషయాన్ని జంగా మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ పదవికి ఎవరు అడ్డు తగలలేదని అన్నారు.కావాలనే ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పై అబాండాలు వేస్తున్నారన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్యాయం చేశాడని జంగా కృష్ణమూర్తి చెప్పడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. 2019 వైఎస్ఆర్సీపీ ఎన్నికలకు ముందే జంగా కృష్ణమూర్తికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారనీ అలాగే క్యాబినెట్ మినిస్టర్‌తో సమానమైన చీఫ్ విప్ పదవి కూడా ఇవ్వడం జరిగందన్నారు. ఆయన ఒక కుమారుడుకి జడ్పిటిసి, మరొకరికి సర్పంచ్ ఇచ్చింది వైఎస్ఆర్సీపీ పార్టీ కాదా ప్రశ్నించారు.జంగా కృష్ణమూర్తి తనకి గౌరవం లభించలేదని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గారు ఏ కార్యక్రమానికి పిలవట్లేదు అని చెప్పడం పూర్తిగా అవాస్తవం అన్నారు. 2019లో ఎమ్మెల్యే కాసు గెలిచిన మొదటి రోజు నుంచి ఇప్పటివరకు పాల్గొన్న, జరిగిన ప్రభుత్వ, వ్యక్తిగత కార్యక్రమాలలో, సోషల్ మీడియాలోని ఏ పోస్టు చూసిన జంగా కృష్ణమూర్తి చిత్రం లేకుండా చేయలేదన్నారు. పెద్ద ఫంక్షన్ అయితే తానే ఇన్వైట్ చేస్తున్నారని, చిన్న చిన్న కార్యక్రమాలు మండల కన్వీనర్ కి చెప్తున్నాడని,ఏ ఫంక్షన్ కి రాకుండా ఈరోజున నన్ను పిలవట్లేదని జంగా అనడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఆనాడు కాసు మహేష్ రెడ్డి జంగాకు ఎమ్మెల్సీ ఇస్తే బాగుంటు ందనీ, నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఇచ్చామనేది ఉంటుందని ఆయనతోపాటు వెళ్లి చెప్పిన విషయాన్ని జంగా మర్చిపోయాడని వారు వ్యాఖ్యానించారు. ఆ విషయాన్ని ఈరోజు వక్రీకరించి ఎమ్మెల్సీ ఇవ్వద్దని చెప్పాడని చెప్పడం ఎంతవరకు సమంజసమో జంగా ఆలోచించుకోవాలన్నారు.కష్టాల్లో ఉన్న కార్యకర్తను ఆదుకున్నామన్ని, సర్పంచులుగా 2014లో ఓడిపోయిన వాళ్లను తీసుకొచ్చి రెండు సంవత్సరాలు 2019 నుంచి 2021 వరకు ఇంచార్జ్ సర్పంచులుగా కొనసాగించాడన్నారు. సర్పంచులుగా ఓడిపోయినా, ఎంపీపీగా ఓడిపోయిన పున్నారావు కావోచ్చు..పోలు వీరారెడ్డి కావోచ్చు మండలానికి పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తులు అనేక మందిని ఇటువంటి వాళ్ళని ఈరోజున మున్సిపల్ చైర్మన్లు గా చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో బీసీ నేత అయిన గురవా చారి లాంటి వ్యక్తిపై తీవ్రమైన పోలీస్ దాడి జరిగితే ఐదేళ్లైవరు పట్టించుకొకపోతే, పట్టుపట్టి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కాసు మహేష్ రెడ్డి బీసీ కమిషన్ మెంబర్ ఇప్పించడం జరిగిందన్నారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే ఆత్మీయ సమ్మేళన సభలో జంగా వక్రీకరించి మాట్లాడటం వారు తప్పు పట్టారు. ప్రజలకు అన్ని విషయాలు తెలుస అని వారు విజ్ఞులని వైసిపి నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతా వెంకట రామారావు,వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు, కొమెర వెంకటేశ్వర్లు పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్, కందులూరి శివయ్య వైఎస్సార్సీపీ పిడుగురాళ్ల పట్టణ బిసి సెల్ అధ్యక్షుడు, దాదినబోయిన ఏడుకొండలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక ప్రసిద్ధి మన కొండవీడు





(మొదటి పేజీ తరువాయి)

గాంచింది. కోట నిర్మాణశైలి అద్భుతంగా ఉంటుంది. గిరి దుర్గం చుట్టూ ఉన్న ప్రాకారం పొడవు 20 కిలోమీటర్లు. ప్రతి కొండ శిఖరం నుంచి మరో కొండ శిఖరాన్ని తాకుతూ కొండవీడు కోటలోని అన్ని శిఖరాలను, మధ్యలో వచ్చే బురుజులను కలుపుతూ ఈ ప్రాకారం నిర్మించారు.. ప్రాకారం మధ్యలో అనేక నిర్మాణాలను రెడ్డిరాజులు అద్భుతంగా తీర్చిదిద్దార. కొండలపైనే రాజు, రాణిల కోటలు, కారాగారం, వజ్రాగారం, ధాన్యాగారం, అశ్వ, గజ శాలలు, మందిరాలను ఏర్పాటు చేసుకున్నారు. కోటలో మరింత ప్రత్యేకమైనవి ఇక్కడి బావులు, ఇంత ఎత్తైన కొండపై ఇంత లోతైన బావుల్ని ఎలా తవ్వించారన్నది నేటికి ఎవరూ చెప్పలేని రహస్యమే. . వీటి నుంచి నీళ్లు తోడేందుకు చాలా పొడవైన చాంతాళ్లు వాడేవారట. అందుకే 'కొండవీటి చాంతాళ్లు' అన్న నానుడి కూడా ఉంది.కొండవీడు ప్రాంతంలో ఉన్న అపార శిల్ప సంపద నాటి అద్భుత కళలకు ప్రతీకలు. ఎక్కడ చూసినా రాతి శిల్పాలు, దేవతామూర్తుల విగ్రహాలు, విశిష్ట కట్టడాలు ఆకట్టుకుంటాయి. గ్రామాల్లో, పంట పొలాల్లో దేవతా, నంది విగ్రహాలు ఇప్పటికీ మనం చూడొచ్చు. కొండవీడు కొండలపై, దిగువన రెడ్డిరాజులు ఎన్నో ఆలయాలను నిర్మించారు. కొండవీడు పరిసరాల్లో ఇప్పటికీ మరుగునపడిపోయి ఉన్న అనేక ఆనవాళ్ళు నిత్యం వెలుగుచూస్తూనే ఉన్నాయి. వాటిలో ఒకటే రెడ్డిరాజుల కాలం నాటి అతిపెద్ద దిగుడు బావి. 100 అడుగుల పొడవు, 25 అడుగుల వెడల్పు, 35 అడుగుల లోతు కలిగి ఉన్న ఈ బావిని 14వ శతాబ్దంలో రెడ్డిరాజులు, గోల్కొండ నవాబులు త్రాగునీటి అవసరాల కోసం వాడారని చరిత్ర చెబుతుంది.

**ఔషధ మొక్కలకు నిలయం**

ఈ కొండల్లో నాగముష్టి, తిప్పతీగ, పాషాణభేదితో పాటు లెక్కలేనన్ని ఔషధమొక్కలున్నాయి. ఈ కొండమీదున్న వందల ఏళ్ల నాటి వెదురు చెట్లకు వెదురు బియ్యం పండుతోంది. పిల్లలకు విజ్ఞానంతో కూడిన విహార ప్రదేశం ఇది.

**అభివృద్ధి..**

రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం 'నగరవనం' కార్యక్రమంలో భాగంగా కోట పర్యాటకాభివృద్ధి వేగంగా జరుగుతోంది. కొండ దిగువ నుంచి కొండ మీదకు వెళ్లే ఆరు కిలోమీటర్ల ఘాట్‌రోడ్డును నిర్మించారు. ఆ దారితో పాటు కోట లోపల రెండున్నర కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్‌లో నడక ప్రకృతితో సాన్నిహిత్యాన్ని పెంచుతుంది. రాశివనం, పంచవటి వంటి థీమ్ పార్కులను కూడా ఏర్పాటు చేశారు . ఇటీవల బోట్ రైడింగ్ సౌకర్యం కలిగించారు. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, హైకింగ్ చేయడానికి కూడా అనువుగా ఉండటం వల్ల నిత్యం ఇక్కడ పర్యాటకులు వస్తున్నారు.

**ఉత్సవాల ఏర్పాట్లు**

కొండవీడు ఫెస్ట్ -2024లో పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రకృతి ప్రియులు, పర్యాటక ప్రియులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ పండుగలో హెలికాప్టర్ ను ఎక్కాలనే కోరికను తీర్చేందుకు సామాన్య ప్రజలకు అందుబాటులో ధరలను నిర్ణయించి రూ. 4,500లకు ఏర్పాటు చేశామని అన్నారు. పిల్లలకు రాయితీపైన రూ .4,000 కే హెలికాప్టర్ సౌకర్యం కల్పించారు. దీనితోపాటు రూ. 2000 లకే పారా మోటార్స్, రూ. 500లకే హాట్ బెలూన్ లను ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

కొండవీడు కోటను పర్యాటకపరంగా అభివృద్ధి చేస్తే జిల్లాకు చుట్టుపక్కల జిల్లాల నుంచి, పర్యాటకులు వచ్చే అవకాశం ఉందన్ని ఆ లక్ష్యంతో కొండవీటి కోటను అభివృద్ధి చేశామని, కొండవీటి కోటలో ఉత్సవాల నిర్వహిస్తే, ఆ తరహా పర్యాటక అభివృద్ధికి, బాటలు వేసినట్లు అవుతుందని ఆలోచన చేసామన్నారు, ఆ ప్రాంతమంతా (రిజర్వ్ ఫారెస్ట్) అటవీ ప్రాంతం కావడంతో వారి సహకారంతో సుమారు రూ 4 కోట్లు ఖర్చు చేసి అక్కడ కొన్ని పర్యాటకులకు వసతి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. "కొండవీటి ఫెస్ట్ - 2024" ఉత్సవాల సందర్భంగా అక్కడికి వచ్చే సందర్శకుల కోసం యువత, చిన్న పిల్లలు, పెద్దల కోసం ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం లో అడ్వెంచర్ లాగా చేస్తే ఆ జ్ఞాపకాలతో కొండవీడు ప్రాంతాన్ని అభివృద్ధి చేసే విధంగా వారు వెళ్లి ఇంకొంత మంది పర్యాటకులతో చెప్పి తీసుకువచ్చే విధంగా దీనిని తీర్చిదిద్దారు. కొండవీడు కోటలో ప్రధానంగా ట్రెక్కింగ్, రాక్ లైనింగ్, షూటింగ్, ఆర్చరీ, విధుల చెరువును చాలా క్లిష్టతరమైన పని పూర్తి చేసి బోటింగ్, కయా కింగ్, ఫిషింగ్, హార్సింగ్ ఏర్పాటు చేశాం, ఇది ఎప్పుడు అలానే ఉండేలా తీర్చిదిద్దడం జరిగింది, అక్కడకు వచ్చే పర్యాటకులు రాత్రి విడిది చేసేందుకు ఒక టైం లో "నైట్ క్యాంప్" అక్కడే ఒక టెంట్ ను మరియు భోజన వసతులను ఏర్పాటు చేయటం జరిగింది. ఇది రిజర్వ్ ఫారెస్ట్ (జంతు రక్షిత ప్రాంతం) కనుక ఎటువంటి ప్రాణహాని లేకుండా జాగ్రత్తగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొండవీటి ప్రాంతాన్ని ఒక జాతరలా (ఫెస్టివల్ తరహాలో) జరిగేలా ప్రీ ప్లాన్ గా తీర్చిదిద్దారు . రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉత్సవాల్లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లాతో పాటు పక్క జిల్లాలైన గుంటూరు జిల్లా, బాపట్ల జిల్లా, ఎన్టీఆర్ జిల్లా, కృష్ణాజిల్లా, ప్రకాశం జిల్లాల నుంచి పర్యాటకులు అధికంగా వచ్చే అవకాశం ఉండడంతో ఫిబ్రవరి 10,11 తేదీల్లో సెలవులు ఉండడంతో ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఉత్సవాల తరహాలో చిన్నపిల్లల కోసం ప్లే ఏరియా ను ఏర్పాటు చేస్తున్నామన్నారు, ప్రత్యేకంగా పిల్లల కోసం తెప్పిస్తున్నామన్నారు. పూల తోటలతో పాటు ఇసుకను ఏర్పాటు చేయించి అందులో సైతక శిల్పం తరహాలో ఆర్ట్ గీసేలా ఏర్పాటు చేసారు. వీటితోపాటు చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా డాన్స్ ప్రోగ్రాములు ప్రత్యేకంగా డయాస్ ఏర్పాటు చేసి అందులో క్లాసికల్, వెస్టన్ పోటీలను పెట్టడం జరుగుతుందన్నారు, ఇందులో ఎంపిక కమిటీ (జడ్జెస్)ఉంటుందన్నారు.వీటిలో ప్రథమ రూ. 10,116, ద్వితీయ రూ. 5,116,తృతీయ బహుమతులు రూ.2.500లు ఇవ్వనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కొండవీడు కోట - 2024లో ఉత్సాహంగా పాల్గొనే వారికి అన్ని వసతులను కల్పిస్తున్నట్లు, క్రీడలతోపాటు, ఆహ్లాదకరమైన, సహస కృత్యాలు, ఆటలు, ఫుడ్డు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు, ఎవరు ఇక్కడికి వచ్చినా, వారి మదిలో గుర్తుండి పోయేలా "కొండవీడు "ఫెస్ట్-2024" తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ ప్రకటించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్** : గణపవరం 5వ వార్డుకి చెందిన గారా రాధమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. సమాచారం తెలుసు కున్న వైఎస్సార్సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు ఆదే శాల మేరకు నాయకులు మల్లెల కోటేశ్వరరావు శుక్రవారం రాధమ్మ నివాసానికి వెళ్లి రాధమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివా ళులర్పిం చారు.రాధమ్మ కుటుంబ సభ్యుల ను పరామర్శించి, అండగా ఉంటా మని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో వార్డు కౌన్సిలర్ షేక్ ఆదం వలి, మాజీ ఉప సర్పం చ్ గాలి బుచ్చయ్య, అనిశెట్టి భద్రయ్య, మత్తేభం రమణ, షేక్ మస్తాన్ వలీ,బొంత రమణయ్య, పాపా రావు, తదితరులు రాధమ్మ పార్థి వదేహానికి నివాళులర్పించారు.

## ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

### 24లక్షల విలువ చేసే ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాలో నల్లపాడు, మేడికొండూరు, పట్టాభిపురం, మంగళగిరి టౌన్, తాడేపల్లి, పల్నాడు జిల్లా అమరావతి, కృష్ణ జిల్లా ఇబ్రహీంపట్నం, ఒంగోలు టౌన్, సూర్యారావు పేట, గవర్నర్ పేట పోలీసు స్టేషన్ల పరిధి లోని ద్విచక్ర వాహనాలు మరియు మొబైల్ షాపు దొంగతనం కేసులలో ముద్దాయిల అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పి తుషార్ డూడి తెలిపారు. వీరి వద్ద నుండి చోరి సొత్తుని స్వాధీనం చేసుకున్నామన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన చోరీకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. షేక్ ఆసిఫ్, జాష్టి వెంకట సాయి, మైదకూరి హసీబ్, దేవరకొండ రాజ్ కుమార్, షేక్ మహమ్మద్ అలి ఈ చోరీలకు పాల్పడినట్లు వివరించారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో డి ఎస్ పి మహబూబ్ బాషా, సిఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబడిచిన సిబ్బందిని ఎస్పి అభినందించారు.

# చింతలపాలెం గ్రామంలో “బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ

నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట మండలం చింతలపాలెం గ్రామంలో “బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ” పేరుతో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఇంటింటికి తిరుగుతూ టీడీపీ - జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ ఫిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ బిడ్డగా వచ్చా వచ్చే ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని అభ్యర్థించాడు. ఆదరించిన ప్రజల కోసం ఎందాకైనా వెళ్లి పోరాటం చేస్తానని నా తుది శ్వాస విడిచే వరకు ప్రజాసేవలోనే ఉంటానన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడినేనని ప్రజలకు చేకూరిన ప్రయోజనం శూన్యమని విమర్శించారు. 13 వేల కోట్ల రెవిన్యూ లోటును 44 వేల కోట్లకు పెంచిన ఘనత మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. 35 వేల కోట్ల ద్రవ్య లోటును 60 వేల కోట్లకు పెంచిన గొప్ప ఆర్థిక సంస్కర్త బుగ్గన అని మండిపడ్డారు. పన్నుల బాదుడు తప్ప కొత్త బడ్జెట్లో



ఉపయోగపడేది ఏదీ లేదని వాపోయారు. ప్రస్తుతం ఏపీ అప్పులు 11.58 లక్షల కోట్లు, మద్యం బాండ్లు 16 వేల కోట్లు, కార్పొరేషన్ హామీలు 1,10,6033 కోట్లు, కార్పొరేషన్ తనకాలు 94,928 కోట్లు, డిస్కం బకాయిలు 27,248 కోట్లుకోట్లు, కాంట్రాక్టు బిల్లులు 95460 కోట్లు రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో ముంచారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పులు రెట్టింపు అయ్యాయని 2019 వరకు టీడీపీ చేసిన అప్పు కంటే నాలుగు రెట్లు ఎక్కువగా చేసి ప్రజలకు పప్పు బెల్లాలు పంచి వైసీపీ నాయకులు పంచభక్ష పరమాణాలు తింటున్నారన్నారు. జగన్ ప్రతి స్కీములో పెద్ద స్కాం ఉందని, పన్నుల పెంపు ధరల మోతతో ప్రజల రక్తాన్ని పిలుస్తున్నారని డా??చదలవాడ అరవింద బాబు ఆరోపించారు. పేరుకే బీసీ సబ్ ప్లాన్ నిధులని 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి 30 సంక్షేమ పథకాలను రద్దు చేసి బీసీలను బ్యాక్వర్డ్ క్యాస్ట్ గా ఉంచడానికి జగన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ ను అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన అప్పులనే గొప్ప అభివృద్ధి గా చెప్పే అపర మేధావులు, ఆర్థిక నేరగాళ్లు వైసీపీ నేతలను చూసి పక్క రాష్ట్ర నాయకులు సైతం నవ్వుకుంటున్నార న్నారు. నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చాలంటే మనమందరం చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని అరవింద బాబు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్, కడియం కోటి సుబ్బారావు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవి దంపతులను కలిసిన టాప్ సింగర్ మనో



వినుకొండ, మేజర్‌న్యూస్

ప్రముఖ టాప్ సింగర్ మనో, “స్టార్ మా” టీవీ సౌత్ ఇండియా హెడ్, మనో సోదరుడు బాబా వలి బృందం శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుని హైదరాబాద్ వెళుతూ శుక్రవారం వినుకొండలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆయన సతీమణి లీలావతి దంపతులను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, హనుమంతరావు, వెంకటరావు తదితరులు సింగర్ మనోను కలిసి దుశ్యాలవతో సత్కరించారు. జీవి ఆంజనేయులు మాట్లాడుతూ సింగర్ మనో , టీవీ బృందం వినకుండా రావటం ఎంతో సంతోషకర మన్నారు. సంగీత ప్రపంచంలో మనో అందించిన సేవలకు గుర్తింపుగా ప్రఖ్యాత రిచ్ మండ్ క్యాబ్రియల్ విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టర్ ఐటీ ఇచ్చి గౌరవించడం జరిగిందన్నారు. సింగర్, మ్యూజిక్ ఆర్టిస్ట్, డబ్బింగ్ ఆర్టిస్ట్, నటుడుగా తనకంటూ ఒక ప్రత్యేకతను చాటు కున్న గొప్ప కళాకారులు మనో అని ఆయన ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.

40 ఏళ్ల సినీ ప్రస్థానంలో వేలాది పాటలకు తన గొంతుతో ప్రాణం పోశారని, హీరో రజనీకాంత్, మల్హాసన్, రఘువరన్ ,అక్షయ్ కుమార్ తదితరులు డబ్బింగ్ ఆర్టిస్ట్ గా తన గంభీరమైన గొంతును అరువుగా ఇచ్చి ప్రత్యేకత చాటు కున్న వ్యక్తి సింగర్ మనో అని తెలిపారు. పలు సింగింగ్ బ్యాలెట్ షోలకు జడ్జిగా వ్యవహరిస్తూ బుల్లితెర ప్రేక్షకు లను ఆకట్టుకున్న కళాకారులు సింగరు మనో అని తెలిపారు. 15 భాషల్లో 25 వేలకు పైగా ప్రేక్షకులకు పాటలను అందించిన గొప్ప సింగర్ మనో అని ఆయన కొనియాడారు. అటువంటి గొప్ప సింగర్ మనో విను కొండకు రావడం తనకు ఎంతో సంతోషాన్ని నింపుతుం దని ఆయనకు అభినందనలు తెలిపారు. సింగర్ డాక్టర్ మనో మాట్లాడుతూ జీవి ఆంజనేయులు దంపతులు శివశక్తి లీల ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను తెలుసుకున్నానని, రాజకీయాలకతీతంగా జీవి దంపతులు ప్రజలకు చేస్తున్న సేవలు అభినం దనీయమని, వారికి సింగర్ గా సేవా తత్పురునిగా మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. వినుకొండ పట్టణంలో అనేకమంది ప్రముఖులు, అభిమానులు సింగర్ మనో ను కలిసి సత్కరించారు. కార్యక్రమంలో భూపతిరావు, శావాలి శ్రీనివాసరావు, మిల్టరీ వెంకటరావు, కందగడ్డ సుబ్బారావు, అచ్యుత శ్రీను, తూమాటి కాశి బృందంతో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి ఇచ్చిన తెనేటి విందులో హాజరయ్యారు.



**దాచేపల్లిలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిచే ఇళ్లపట్టాల పంపిణీ దృశ్యాలు**

- దాచేపల్లి మేజర్ న్యూస్

### వరికపూడిశలకు బడ్జెట్లో నిధులు కేటాయించకుండా

## మరోసారి పల్నాడు ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

మాచర్ల, మేజర్ న్యూస్:

ఎన్నికలకు మూడు నెలల ముందు వరికపుడిశల ప్రాజెక్టు శంకుస్థాపన చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం పల్నాడు ప్రజలను మోసం చేయటమేనని మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంకెల గారడి పన్నుల బాదుడు తప్ప ఏమీ లేదని, బీసీ సంక్షేమ సంఘం సబ్ ప్లాన్ కు సంబంధించి 75 వేల కోట్ల రూపాయలు నిధులు దారి మళ్లింపు బీసీలకు సంబంధించిన 30 పథకాలు రద్దు ఇదే జగనన్న బడ్జెట్ అని, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ రద్దు,35 లక్షల పొదుపు సంఘాలకు బడ్జెట్లో మొండి చెయ్యి, రైతు భరోసాల ద్వారా లబ్ధిదారుల తగ్గింపు, ఆక్వా రంగంపై యూనిట్ విద్యుత్తు రెండు రూపాయలకు పెంచి ఆక్వా రంగాన్ని నిర్వీర్యం చేయడం, సున్నా వడ్డీ పంట రుణాలను ఐదు లక్షల నుంచి మూడు లక్షల కుదింపు చేసి అన్నదాతల నడ్డి విరిచడం, విద్యుత్ చార్జీల వడ్డనలో రాజీపడని వైయస్సార్సీపీ ఇప్పటివరకు ఏడుసార్లు ప్రజలపై విద్యుత్ భారం మోపిందని అన్నారు.



అంతేకాక వైసిపి హయాంలో ఏపీ అప్పులు రెట్టింపు అయ్యాయని, 2019 నాటికి టిడిపి తీసుకువచ్చిన అప్పుల కంటే నాలుగు రెట్లు అధికంగా వైసిపి అప్పులు తీసుకువచ్చిందని రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేశారని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో 1000 కోట్లు, నాడు నేడు పేరుతో స్కూల్లకు రంగులు వేసి సుమారు 3 వేల కోట్లకు ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, జగనన్న విద్యా దీవెనలో సైతం ఏడులక్షల మంది విద్యార్థులకు మొండి చేయి చూపారని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేయడం, దశలవారీగా మద్య నిషేధం చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన జగన్ మద్యంపై వేలకోట్ల అప్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని మద్య ఆంధ్రప్రదేశ్ గా మార్చారని, నకిలీ మద్యం అమ్మకాలు కొనసాగించి సుమారు 30 వేల మంది ప్రాణాలను ప్రభుత్వం బలి తీసుకుందని బ్రహ్మారెడ్డి అన్నారు.

# 13న ముస్లిం మైనార్టీల ఆత్మీయసమ్మేళనం: యరపతినేని



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్
టీడీపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు యరపతినేని శ్రీనివాస రావుని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన సాయంత్రం 5 గంటలకు షాది ఖానా ఎదురుగా ఉన్న బజారులో కాకతీయ కళ్యాణ మండపం వద్ద నియోజకవర్గ ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు మాజీ ఎమ్మెల్యే యరపతినేని ఈ కార్యక్రమానికి తనతోపాటు శాసన మండలి మాజీ చైర్మన్ అహ్మద్ షరీఫ్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, మాజీ రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ షేక్ నాగుల్ మీరా, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, జాతీయ పార్టీ అధికార ప్రతినిధి గుంటూరు తూర్పు ఇంచార్జ్ మొహమ్మద్ నశీర్ అహ్మద్ పాల్గొంటున్నారు. కావున నియోజవర్గంలోని ముస్లిం మైనార్టీ నాయకులందరూ నాలుగు మండలాల నుండి పిడుగురాళ్ల పట్టణ, మండలం నుండి ముస్లిం మైనార్టీ సోదరులు అధికంగా ఉన్నచోట కృషిచేసి, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా చూసి ఈ సభను విజయవంతం చెయ్యాలని కోరుతూ, పోయిన సంవత్సరం దాచేపల్లిలో నిర్వహించిన సభ కూడా విజయవంతం చేశారని, అదేవిధంగా ఈ సభను కూడా విజయవంతం చెయ్యాలని కోరారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ – జనసేన కలయికలో మన ప్రభుత్వమేనని, కనుక మీరందరూ కలిసి గతంలో తెలుగు దేశంపార్టీలో నేను చేసిన పథకాలన్నీ ప్రజలకు వివరించి, రేపు జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయానికి కృషి చెయ్యాలని కోరారు. 2014 ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వ్యక్తిగతంగా పవిత్ర మక్కా యాత్ర హజ్ కి వెళ్లే సోదరులకు సుమారు 45 మందికి తలా లక్ష రూపాయలు చొప్పున ఇచ్చి పంపించటం జరిగిందన్నారు. మరలా రేపు అధికారంలో రాగానే అదేవిధంగా మరల హజ్ యాత్రకు పంపించే ఏర్పాటు చేస్తానని, తెలుగుదేశం – జనసేన కలయికలో ప్రకటించే మేనిఫెస్టోనే కాక నియోజకవర్గంలో కూడా ఒక మేనిఫెస్టోను తయారుచేసి ముస్లిం మైనార్టీ వర్గాలతోపాటు అన్ని వర్గాలను ఆదుకుంటానని తెలుపుతూ, ముస్లిం అమ్మాయిల వివాహానికి తెలుగుదేశం పార్టీ హయాంలో దుల్హన్ పథకం ద్వారా రూ.50వేలు ఇచ్చి ఆదుకున్నామని, ఈ వైసీపీ ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేసిన సంగతి తెలిసిందే, రంజాన్ పండుగకు ఇచ్చే రంజాన్ తోఫా కూడా రద్దు చేసిన సంగతి, మైనారిటీ కార్పొరేషన్‌కు నిధులు ఇవ్వకుండా చిన్నా మధ్యతరగతి మైనార్టీ సోదరులకు ఇచ్చే రుణాలు ఇవ్వకుండా మోసం చేసిన సంగతి, యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా, గతంలో విదేశీ విద్యకు ఇచ్చే రూ.15లక్షలు కూడా ఇవ్వకుండా నమ్మించి మోసం చేసిన సంగతి కూడా ముస్లిం మైనార్టీ వర్గాలకు తెలియజేయాలని, రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా కుంటుపడిందో వివరించి, అభివృద్ధి చేయకపోగా సంక్షేమ పథకాలు ఇవ్వకపోగా మైనార్టీల మీద జరిగిన దాడులను కూడా వివరించి చెప్పి ముస్లిం మైనార్టీ వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ బాబావలి, పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్‌అలీ గురజాల, దాచేపల్లి, మాచవరం మండల టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వయసు ఆధారంగా ఆల్బెండజోల్ మోతాదు: పి హెచ్ సి డాక్టర్ రమాదేవి

పిడుగురాళ్ల , మేజర్‌న్యూస్
పిల్లల్లో రక్తహీనత, కడుపునొప్పి, వాంతులు, శారీరక, మానసిక ఎదుగుదల తదితర సమస్యలకు ఒక్క మాత్రతో చెక్ పెట్టవచ్చు. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు చిన్నారుల్లో శారీరక ఎదుగుదలకు ప్రధాన కారణంగా నులి పురుగులుగా చెప్పవచ్చు. పేగులో ఉండే పరాన్న జీవి మనం తీసుకునే ఆహారాన్ని గ్రహించి రక్తహీనత, పోషకలేమి సమస్యను సృష్టిస్తుంది. ఈ క్రమంలో నులి పురుగుల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రక్తహీనతకు చెక్ పెట్టే క్రమంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ముమ్మరం చేసింది. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా పిడుగురాళ్ల మండలంలోని జానపాడు, పందిటివారిపాలెం, జూలకల్లు, గుత్తికొండ, పాత గణేశుని పాడు, కోనంకి గ్రామాలలో వయసు ఆధారంగా మోతాదును ఇవ్వటం జరిగిందన్నారు. పిడుగురాళ్ల వైద్యులు రమాదేవి. ఆల్బెండజోల్ మాత్రల బాక్సులను ప్రతి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంతో పాటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మాత్రలు పంపిణీ చేశామన్నారు. ఏడాది నుంచి రెండేళ్ల లోపు పిల్లలకు సగం మాత్ర, మూడు నుంచి 19 ఏళ్ల లోపు వారికి ఒక మాత్ర వేయాలని వైద్యులు చెబుతున్నారు.



వైద్య సిబ్బంది సూచన మేరకు మాత్రమే మాత్ర వేయాలని సూచించారు. 1–5 సంవత్సరాల వయసు వున్న 1503కు 1380 మందికి, 6–19 సంవత్సరాల వయసు ఉన్న 4,799 మంది లో 4,111 మందికి మొత్తం 5,491 మందికి ఆల్బెండజోల్ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ నులిపురుగుల వల్లఅనర్థాలు ఇవే.. రక్తహీనత ఉన్న వారిలో ఆకలి లేకపోవడం, బలహీనంగా, నీరసంగా, ఆందోళనగా ఉండటం వంటి సమస్యలు కనిపిస్తాయి అన్నారు. తరచుగా కడుపునొప్పి రావడం, వికారంగా ఉండటంతో పాటు విరేచనాలు, మలంలో రక్తం వస్తుంది. వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు వయసు వారికి నులిపురుగుల సమస్య ఎక్కువగా ఉంటుంది. నులిపురుగుల నివారణకు అవసరమైన మాత్రలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. ప్రతి ఆరు నెలలకు మాత్రల పంపిణీ జరుగుతోందన్నారు.

**శారీరక ఎదుగుదలకు అవరోధం**

చిన్నారుల అనారోగ్య సమస్యలకు మూల కారణం పేగుల్లో ఏలిక పాములు, నులి, కొంకి పురుగులు సంక్రమించడమేనని వైద్యులు చెబుతున్నారు. పిల్లలు తినే ఆహారాన్ని పొట్టలోని పేగులో నుంచి నులి పురుగులు తీసుకుంటాయి. పిల్లలు తినే ఆహారంతోనే నులి పురుగులు వృద్ధి చెందుతాయి. ఫలితంగా పిల్లలకు పౌష్టికాహారం అందకుండా పోతుంది. దీంతో రక్తహీనత ఏర్పడి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో పిల్లలు శారీరకంగా, మానసికంగా వృద్ధి చెందలేకపోతున్నారన్నారు.

**ముందస్తు జాగ్రత్తలు**

పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. పిల్లలు ఎప్పటికప్పుడు చేతిగోళ్లు శుభ్రంగా ఉంచుకోవాలి. కలుషిత నీరు తాగకూడదు. బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జనకు వెళ్లకూడదు. కూరగాయలను శుభ్రంగా కడిగిన తర్వాతనే వంటకు వాడుకోవాలి. ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలి. భోజనానికి ముందు చేతులను సబ్బుతో పరిశుభ్రం చేసుకోవాలన్నారు.
పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు నులి పురుగులతో ఆటంకం, నులి పురుగులకు చెక్ పెట్టేలా ప్రభుత్వం చర్యలు, నేటి నుంచి 1 నుంచి 19 ఏళ్ల లోపు వారికి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన వైద్య అధికారులు.

## మక్కెన మహేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వినుకొండ మేజర్‌న్యూస్
మక్కెన మహేష్ ఆధ్వర్యంలో హెల్త్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ విజయవాడ వారిచే గురువారం ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించిన విషయం విధితమే. స్థానిక రైలుపేట 11వ లైన్ లోని మక్కెన వెంకటసుబ్బయ్య రైస్ మిల్లు ప్రాంగణంలో గుండెకు సంబంధించిన పరీక్షల ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. అనంతరం వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గుండెకు శస్త్ర చికిత్సలు అవసరమైన మరో 15 మందిని గుర్తించి వారిని శుక్రవారం రెండు వాహనాల్లో విజయవాడలోని హెల్త్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌కు తరలించినట్లు మక్కెన ఆంజనేయులు, కుమారుడు మక్కెన మహేష్ తెలియజేశారు. వారితో పాటుగా దావులూరి వీరాంజి పాల్గొన్నారు.

## చండీ హెూమం నిర్వహించిన యరపతినేని, తనయుడు నిఖిల్



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్
2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, గురజాల నియోజకవర్గంలో యరపతినేని శ్రీనివాసరావు అఖండ మెజారిటీతో గెలుపొందాలని, పిడుగురాళ్ల పిలుట్ల రోడ్డు పట్టణ పరిధి లోని ఆదర్శ కాలనీ (మూడు బట్టీల వద్ద) బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నందు వేద గాయత్రి సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "చండీహెూమం" కార్యక్రమంలో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తనయుడు యువనాయకులు యరపతినేని నిఖిల్ పాల్గొనడం జరిగింది.

## ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరణ



దుర్గి, మేజర్‌న్యూస్
రాష్ట్రంలో ప్రముఖ దేవాలయమైన శ్రీ నిదానంపాటి అమ్మవారి ఆలయం ఏసి స్థాయికి చేరడంతో శుక్రవారం ఆలయ ఏసీగా పి సైదమ్మ బాయ్ బాధ్యతలు చేపట్టారు నిన్నటి వరకు ఇక్కడ పని చేసిన ఈవో నరసింహ బాబును ఉన్నతాధికారులు బదిలీ చేశారు. సైదమ్మ బాయి పేట సన్నికల్లా గ్రూపు దేవాలయాల కార్య నిర్వహణ అధికారిగా పనిచేస్తూ ప్రమోషన్‌గా ఏసీగా బాధ్యతలు చేపట్టారు. అనంత రం ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పకు చాలా అందజేశారు.

# మన ఊరు..మన రాజేష్

### విజయీభవా అంటూ నినదిస్తున్న చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజానీకం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్
పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజక వర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఏర్పాటు చేసిన జగనన్న ఉచితభోజన క్యాంటీన్ నిత్యం వందలాది మంది పేదల ఆకలి తీరుస్తోంది. మన ఊరు.మన రాజేష్. విజయీభవా అంటూ చిలకలూరిపేట నియోజక వర్గ ప్రజానీకం నినదిస్తోంది.28 వ వార్డ్ వైస్సార్సీపీ యూత్ ప్రెసిడెంట్ పఠాన్ సుభాని ఖాన్, రాజేష్, షేక్ ఆధం, అమీర్, మస్తాన్, ఖాసిం, గౌస్, జావిద్,బాషా, అమాముల్లా, షుకురు, కరిముల్ళ పలువురు శుక్రవారం సేవలందించారు.

# మహాశక్తితో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు: అర్తిమల్ల రమేష్



పెదకూరపాడు మేజర్‌న్యూస్:
అన్ని రంగాల్లో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టోలో మహాశక్తి పథకాలు ప్రకటించారని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆర్తి మల్ల రమేష్ అన్నారు... శుక్రవారం రామాపురం గ్రామంలో మన ఇంటికి మన కొమ్మాలపాటి కార్యక్రమం నిర్వహించారు.. మహిళా నేతలు కార్యకర్తలతో కలిసి మహాశక్తి పథకంలోని ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పలు పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు.. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వస్తేనే మహిళా సాధికారిక సాధ్యపడుతుందని మహిళా నేతలు గంగినేని లీలావతి ముంతాజ్, సరిపూడి కృష్ణకుమారి, నాదెండ్ల కల్పనలు అన్నారు.
ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాంగోపాల్ రావు మద్దినేని సత్యం అప్పారావు, మక్కెన సాగర్ నెల్లూరు మల్లికార్జునరావు వెల్లల చెరువు చెరువు సురేష్, గుంటు పల్లి కోటేశ్వరరావు చెన్ను పాటి బుల్లిబాబు కొండవీటి ప్రసాద్ నల్లపాటి అన్న మయ్య భావన రాంబాబు రామాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు కొరిటాల మస్తాన్రావు సుంకర వెంకటేశ్వర్లు బండ్లమూడి వెంకటేశ్వర్లు నల్లపాటి బ్రహ్మయ్య నార్ల సుబ్బారావు వేములపల్లి మల్లేశ్వరరావు నల్లపాటి శ్రీను మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్



సుమారు 50 సంవత్సరాలు వయస్సు పైబడిన గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్య కారణాలతో ఫిబ్రవరి 2వ తేదీన మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొంది, అక్కడ నుండి మెరుగైన వైద్యం నిమిత్తం మొదట నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది, అక్కడనుండి గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేయబడి, అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడని పట్టణ సీఐ శరత్ బాబు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఎవరైనా తెలిసినవారు మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్ 08642 222333కు గాని మాచర్ల పట్టణ సీఐ నంబర్ 9440796240 కు గాని సమాచారం ఇవ్వాలని కోరారు.

## 16న గ్రామీణ భారత్ బంద్: రైతు కూలీ సంఘం




రెంటచింతల మేజర్ న్యూస్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న గ్రామీణ భారత్ బంద్ నిర్వహించనున్నట్లు రైతు కూలీ సంఘం(ఆం.ప్ర) పల్నాడు జిల్లా నాయకులు పాలకుర్తి సత్తెయ్య తెలిపారు.శుక్రవారం బంద్ నిర్వహణపై స్థానిక నాయకులు, కార్మికులు కలిసి చేపట్టిన ప్రచార ప్రదర్శనలో ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా సహా 90 కార్మిక సంఘాలు కలిసి గ్రామీణ భారత్ బంద్ కు పిలుపునిచ్చాయన్నారు.ఇటీవలి కేంద్ర బడ్జెట్ కార్మికులు,రైతులకు వ్యతిరేకంగా ఉందని, వ్యవసాయ,ఉపాధి రంగాలకు భారీ కోతలు విధించి,కార్పొరేట్ సంస్థలకు మాత్రం పెద్ద మొత్తంలో రాయితీలు ప్రకటించారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టే దేశవ్యాప్త కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సురభి పెద్దబ్బాయి,సాంబశివరావు,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతో రోడ్డు ప్రమాదాల నివారణ



రెంటచింతల, మేజర్‌న్యూస్

జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు స్థానిక సెయింట్ జోసెఫ్స్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు.రహదారి భద్రతపై పాఠశాల విద్యార్థులతో రవాణా శాఖ అధికారి డి బసిరెడ్డి అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణమన్నారు.విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండి,కుటుంబసభ్యులకు,తోటి వారికి రోడ్డు భద్రతా నియమాలు తెలియపరచాలన్నారు.ఏటా దేశంలో జరుగుతున్న లక్షల రోడ్డు ప్రమాదాలు,సంభవిస్తున్న వేల మరణాలు దేశ ఆర్థిక వ్యవస్థ పై తీవ్ర ప్రభావాన్ని చూపడంతో పాటు కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగులుస్తున్నాయన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించడమే రహదారి భద్రతా మాసోత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొంటూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచిస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ పీటర్ పాపయ్య,హెచ్‌ఎం దుర్గాప్రసాద్,సుధీర్ రెడ్డిఅనిల్ రెడ్డి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

## నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం.

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

ఆర్టీసీ ప్రయాణీకుల సమస్యల పరిష్కారానికి, సలహాలు, సూచనలు అందించేందుకు ఈ నెల 10 న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సత్తెనపల్లి డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి 12.00 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ప్రయాణీకుల సమస్యలు, మెరుగైన సేవలకు 9959225429 నెంబరు కు సంప్రదించాలన్నారు.

# ఆర్థిక సంస్కరణల దీశాలి పీవీబీ: మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి

పెదకూరపాడు మేజర్‌న్యూస్



ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన పీవీ లాంటి గొప్ప వ్యక్తికి అత్యున్నత పురస్కారం భారతరత్న దక్కటం హర్షనీయమని పెదకూరపాడు తెదేపా ఇంచార్జ్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.బహుభాషా కోవిదుడు మాజీ ప్రధాని రాజనీతజ్ఞుడు పీవీ నరసింహారావు ఈ దేశానికి అందించిన సేవలు అపారం అన్నారు... ఆర్థిక వృద్ధి పివి హయాంలో కొత్త పుంతలు తొక్కిందన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు . ఆయనకు పురస్కారాన్ని ప్రకటిస్తే దేశాన్ని గౌరవించుకున్నట్లేనన్నారు.ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చేవరకు తెదేపా పోరాడుతుందన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం




మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో హెల్త్ డిపార్ట్మెంట్ వారు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నులిపురుగులు ఏ విధంగా వ్యాప్తి చెందుతాయి వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలు వాటి వలన జరిగే నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు , అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

**నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం**



జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మాచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వీరభద్రపురం నందు విద్యార్థులకు నులిపురుగుల గురించి వివరించి మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాదె కిరీటిరెడ్డి మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలు వేసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే రెహనా కొర్లయ్య కేశవరెడ్డి నాగమణి ఉష నిర్మల మేరీ నాగరాజు మరియు సచివాలయ ఆరోగ్య సిబ్బంది నిర్మల ఏఎన్ఎం నిర్మల తదితరు సిబ్బంది పాల్గొన్నారు .

## పల్లెకు పోదాం కార్యక్రమం పై బిజెపి సమీక్ష సమావేశం



మాచర్ల, మేజర్‌న్యూస్

మాచర్ల బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం (గావ్ చలో) కార్యక్రమం గురించి సమీక్ష సమావేశం మాచర్ల పట్టణంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా క్లస్టర్ 3 ఇంఛార్జి ఉప్పలపాటి శ్రీనివాసరాజు , జిల్లా అధ్యక్షులు అలోకం సుధాకర్ బాబు , జిల్లా ఇన్చార్జి కొక్కెర శ్రీనివాస్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వర రావు యాదవ్, పార్లమెంట్ కన్వీనర్ %ఎష్ట్ర% ఆదినారాయణ జిల్లా ఉపాధ్యక్షులు కునిసెట్టి వెంకటేశ్వర్లు , మాచెర్ల కన్వీనర్ గుమ్మడి నాసర య్య , ఓబిసి నాయకులు శెట్టి హనుమంతరావు , మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ రామ్మోహన్ రావు

రెంటచింతల, మేజర్‌న్యూస్



రెంటచింతల మండల నూతన తాసి ల్దార్ గా ఎస్ రామ్మోహన్ రావు శుక్రవారం పదవి బాధ్య తలు చేపట్టారు, రామ్మోహన్ రావు నెల్లూరు జిల్లా దొత్తురు నుండి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం పని చేస్తున్న కె పుల్లారావు , చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు.

## ఈ నెల 18న సత్తెనపల్లిలో జాతీయస్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ఈనెల 18వ తేదీన సత్తెనపల్లి "చైతన్య కళా స్రవంతి" 45వ వార్షికోత్స వం జరుగనుంది. ఈ సందర్భంగా జాతీయ స్థాయి తెలుగు సినిమా పాటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు కమతం శ్రీనివాసరావు, గుండవరపు అమర్నాథ్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సత్తెనపల్లి శ్రీ సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనదల చిన వారు 100 రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలని సూచిం చారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 5000 రూపాయలుం షీల్డ్, ద్వితీయ బహుమతి 3000 రూపాయలుం షీల్డ్, తృతీయ బహుమతి 2000 రూపాయలుం షీల్డ్, ప్రత్యేక బహుమతులుగా 500 రూపాయలు చొప్పున ఐదుగురికి ఇవ్వడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ట్రాక్ ఆధారంగా ఒక పాట మాత్రమే పాడవలసి ఉంటు ందని సూచించారు. ఇతర వివరములకు 9848948715, 939013 2978, 9441290950 లను సంప్రదించాలని వారు కోరారు.

## ఈ నెల 13న సఫాయి కార్మికులకు అవగాహన సదస్సు: కమీషనర్ వెంకటదాసు

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్



ఈ నెల 18వ తేదిన సఫాయి కార్మికు లకు మున్సిపల్ కార్యాలయ ఆవరణ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కమీషనర్ వెంకటదాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సఫాయి కార్మికులకు మెరుగైన ఉపాధి, జీవన భద్రత, సామాజిక న్యాయం చేసేందుకు నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ ఎకో సిస్టమ్(సమేస్తే)ను రూపొందించినట్లు తెలిపారు. సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్లు, హెల్పర్లు తదితర సఫాయి కార్మికులు ఈ పథకంలో తమ పేర్లు నమోదు చేయించుకుంటే వారికి ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్యం, వారి పిల్లలకు స్కాలర్ షిప్స్, మెరుగైన జీవనం కోసం రుణాలు తదితర అందిస్తారని తెలిపారు. ఎపి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని స్వధ్ఛాంధ్ర కార్పోరేషన్ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహిస్తుందన్నారు. ఎన్నో ప్రయోజనాలు ఉన్న ఈ పథకం గురించి ఈ నెల 18వ తేది ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జరిగే సదస్సులో సఫాయి కార్మికులు పాల్గోని లబ్ది పొందాలన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్:

పిడుగుపాటుకు మృతి చెందిన బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలిచింది. బెల్లంకొండ మండలం కందిపాడు గ్రామానికి చెందిన గుడిపూడి సత్యనారాయణ పిడుగుపాటుకు మృతి చెందారు. వారికి ఆర్థిక ఇబ్బందులతో గుడిపూడి లక్ష్మీ పూర్ణ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంది. ఆమెకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ రెండు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు ఆమెకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉంటుందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేందుకు సహకరించిన ఎమ్మెల్యే కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## కొండవీడు ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



మాచర్ల, మేజర్‌న్యూస్

కొండవీడు ఫెస్ట్ కు సంబంధించి పోస్టర్, పాంప్లెట్స్ ను మండల పరిషత్ కార్యాలయము నందు ఎంపీపీ బూడిద మంగమ్మ తనయుడు వైసీపీ నాయకులు బూడిద శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ సరోజినిదేవి గారు, పిఓపిఆర్డి కోటేశ్వరరావు, గాదె శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# GENERAL ENGLISH for All Competitive Exams



# VOCABULARY

## Science - Studies

| Study of …. | Science |
|---|---|
| Study of development of character | characterology |
| Study of properties of substances | chemistry |
| Beautifying the hands; art of manicure | chirocosmetics |
| Study of handwriting or penmanship | chirography |
| Study of the hands | chirology |
| The study of Medical science of feet | chiropody |
| Science of the geographic description of anything | chorology |
| The study of wealth; political economy | chrematistics |
| Study of biological rhythms | chronobiology |
| Study of precious metals | chrysology |
| The art of chasing metal | ciselure |
| Study of climate | climatology |
| Study of aging or individual decline after maturity | clinology |
| Study of manuscripts | codicology |
| Study of beetles and weevils | coleopterology |
| Study of comets | cometology |
| Study of shells | conchology |
| Study of pornography | coprology |
| Study of cosmetics | cosmetology |
| Study of the universe | cosmology |
| Study of the skull | craniology |
| Study of crime; criminals | criminology |
| Study of life under cold conditions | cryobiology |
| Study of codes | cryptology |
| Study of the inheritance of acquired characteristics | ctetology |
| Scientific study of dogs | cynology |
| Study of living cells | cytology |
| Study of rings | dactyliology |
| The study of fingerprints | dactylography |
| Study of sign language | dactylology |
| The collection and study of picture postcards | deltiology |
| Study of human behaviour | demology |
| Study of demons | demonology |
| Study of tree rings | dendrochronology |
| Study of trees | dendrology |
| The theory or study of moral obligation | deontology |
| The study of skin patterns and fingerprints | dermatoglyphics |
| Study of skin | dermatology |
| Study of ligaments | desmology |
| Study of devils | diabology |
| Art of making diagrams or drawings | diagraphics |
| Study of dialects | dialectology |
| Study of light refraction | dioptrics |
| science of deciphering ancient writings and texts | diplomatics |
| study of diplomats | diplomatology |
| The art of assaying | docimology |
| The study of doses | dosiology |
| Art of producing and staging dramatic works | dramaturgy |
| The study of racial degeneration | dysgenics |
| Study of purposeless organs | dysteleology |
| Study of church affairs | ecclesiology |
| Study of excretion | eccrinology |
| Study of environment | ecology |
| Study of material wealth economics Study of soils | edaphology |
| Study of ancient Egypt | Egyptology |
| Study of human settlement | Ekistics |
| Study of relations between electricity and chemicals | electrochemistry |
| Study of electricity | electrology |
| Study of static electricity | electrostatics |
| Study of embryos | embryology |
| Study of vomiting | emetology |
| The study of menstruation | emmenology |
| Study of local diseases | endemiology |
| Study of glands | endocrinology |
| Study of enigmas | enigmatology |
| Study of insects | entomology |
| Study of parasites that live inside larger organisms | entozoology |
| Study of enzymes | enzymology |
| Branch of medicine dealing with adolescence | ephebiatrics |
| Diseases; epidemics | epidemiology |
| Epilepsy | epileptology |
| Grounds of knowledge | epistemology |
| Deserts | eremology |
| Effects of work on humans | ergology |
| People at work | ergonomics |
| Freeing oneself from constraints | escapology |
| Death; final matters | eschatology |
| Origins of races or ethnic groups | ethnogeny |
| Cultures | ethnology |
| Comparative musical systems | ethnomusicology |
| Natural or biological character | ethology |

# CLOZE TEST

**In the following passage, some words have Abeen deleted. Read the passage carefully and select the most appropriate opiton to fill in each blank.**

I. Management like any other art can be learnt and developed. Management means managing all our ______ (1) money; material,machines and most importantly, manpower . Since we can maximise ______ (2) only through people they have to be treated well. ______ (3) is the key to man-management. People can be forced to work but they have to be motivated to work well. People can be motivated as much through ______ (4) for doing their best as through timely and brief reprimands for poor performance. In order to maximise production, a manager will have to be 'tough and nice', not 'nice and tough' because everyone needs not only to be praised but also ______ (5)

1. Select the most appropriate option to fill in blank number 1.
   (1) Characters
   (2) Resources (3) Activities
   (4) Features
2. Select the most appropriate option to fill in blank number 2.
   (1) complexity
   (2) richness (3) productivity
   (4) affection
3. Select the most appropriate option to fill in blank number 3.
   (1) Mindfulness
   (2) Observation (3) Motivation
   (4) Preservation
4. Select the most appropriate option to fill in blank number 4.
   (1) pampering (2) penalty
   (3) power (4) praise
5. Select the most appropriate option to fill in blank number 5.
   (1) emphasised
   (2) disappointed (3) reprimanded
   (4) commanded

**II.In the following passage, some words have been deleted. Read the passage carefully and select the most appropriate option to fill in each blank.**

One of the _______(1) that Elizabeth had to attend was ballet, and she loathed it. She would stuff ________(2) into her pink tut, and stare at her __________3) in the mirror and try to tell herself that she was not made for dance. But the truth was ______(4) for her to see. She was having two left feet. She _________(5) never be a ballet dancer.

1. Select the most appropriate option to fill in blank number 1.
   1) Seminars 2) lectures
   3) classes 4) Meetings
2. Select the most appropriate option to fill in blank number 1.
   1) Oneself
   2) himself 3) herself
   4) ourselves
3. Select the most appropriate option to fill in blank number 1.
   1) Photograph
   2) Sketch 3) Painting
   4) Image
4. Select the most appropriate option to fill in blank number 1.
   1) Their 2)There
   3) Therein 4) Here
5. Select the most appropriate option to fill in blank number 1.
   1) Ever 2) Would
   3) can't 4) Won't

**Answers**

I. 1) 2 2)3 3)3 4)4 5)3

II. 1) 3 2)3 3)4 4)2 5)2

**KVR Sir,** Director,
**KVR English Academy**
Dilsukh Nagar, **Hyderabad**
**Cell 9391057113**



## ఉత్సవాలకు ముస్తాబైన కొండవీడు

### హెలికాప్టర్ రైడ్ ట్రయల్ రన్ ప్రారంభించిన కలెక్టర్



యడ్లపాడు, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యాటక ప్రదేశం గా గుర్తింపు పొందిన కొండవీడు శని,ఆదివారాల్లో జరగనున్న కొండ పండుగ కు సర్వాంగ సుందరంగా ముస్తాబు అయ్యింది. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్న ఈ ఫెస్టివల్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతెటి కొండవీడులో మకాం వేసి అను క్షణం పర్యవేక్షిస్తున్నారు. కొండ పండుగలో భాగంగా ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్ ట్రయల్ రన్‌ను శుక్రవారం కలెక్టర్ శివశంకర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పల్నాడు జిల్లా అటవీ శాఖాధికారి రామచంద్రరావు, రోడ్లు, భవ నాలు శాఖ సుపరిండెంట్ ఇంజినీర్ రాజా నాయక్, నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి.సరోజినీ, యడ్లపాడు మండల రెవెన్యూ, ప్రజాపరిషత్, విద్యుత్ శాఖల అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# చింతలపాలెం గ్రామంలో "బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ

### సూపర్ పిక్స్ మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ

### మీ బిడ్డగా వచ్చా ఆదరించి అసెంబ్లీకి పంపించండి

### జగన్ రెడ్డి పాలనలో బుగ్గన బడ్జెట్ అంకెల గారడి

### బడ్జెట్ అంతా పన్నుల బాదుడే

### నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు







నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట మండలం చింతలపాలెం గ్రామంలో "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" పేరుతో నరస రావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా॥చదల వాడ అరవింద బాబు ఇంటింటికి తిరుగుతూ టీడీపీ - జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ ఫిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా॥చదలవాడ మాట్లాడుతూ మీ బిడ్డగా వచ్చా వచ్చే ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని అభ్యర్థించాడు. ఆదరించిన ప్రజల కోసం ఎందాకైనా వెళ్లి పోరాటం చేస్తానని నా తుది శ్వాస విడిచే వరకు ప్రజాసేవలోనే ఉంటానన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడినేనని ప్రజలకు చేకూరిన ప్రయో టజనం శూన్యమని డా॥చదలవాడ విమర్శిం చారు. 13వేల కోట్ల రెవిన్యూ లోటును 44 వేల కోట్లకు పెంచిన ఘనత మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. 35 వేల కోట్ల ద్రవ్య లోటును 60 వేల కోట్లకు పెంచిన గొప్ప ఆర్థిక సంస్కర్త బుగ్గన అని మండిపడ్డారు. పన్నుల బాదుడు తప్ప కొత్త బడ్జెట్లో ఉపయోగపడేది ఏదీలేదని డా॥చదలవాడ వాపో యారు. ప్రస్తుతం ఏపీ అప్పులు 11.58 లక్షల కోట్లు, మద్యం బాండ్లు 16 వేల కోట్లు,కార్పొరేషన్ హామీలు 1,10,6033 కోట్లు,కార్పొరేషన్ తనకాలు 94,928 కోట్లు,డిస్కం బకాయిలు 27,248 కోట్లు, కాంట్రాక్టు బిల్లులు 95460 కోట్లు రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో ముంచారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పులు రెట్టింపు అయ్యాయని 2019 వరకు టీడీపీ చేసిన అప్పు కంటే నాలుగు రెట్లు ఎక్కువగా చేసి ప్రజలకు పప్పు బెల్లాలు పంచి వైసీపీ నాయకులు పంచభక్ష పరమాణాలు తింటున్నార న్నారు. జగన్ ప్రతి స్కీములో పెద్ద స్కాం ఉందని, పన్నుల పెంపు ధరల మోతతో ప్రజల రక్తాన్ని పిలుస్తున్నారని డా॥చదలవాడ అరవింద బాబు ఆరోపించారు. పేరుకే బీసీ సబ్ ప్లాన్ నిధులని 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి 30 సంక్షేమ పథకాలను రద్దు చేసి బీసీలను బ్యాక్వర్డ్ క్యాస్ట్‌గా ఉంచడానికి జగన్ రెడ్డి కుట్ర పన్ను తున్నారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌ను అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన అప్పులనే గొప్ప అభివృద్ధి గా చెప్పే అపర మేధావులు,ఆర్థిక నేరగాళ్లు వైసీపీ నేతలను చూసి పక్క రాష్ట్ర నాయకులు సైతం నవ్వు కుంటున్నా రన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మార్చాలంటే మనమందరం చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని అరవిందబాబు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్, కడియం కోటి సుబ్బారావు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'రాబోతున్నది తెలుగుదేశం - జనసేన ప్రభంజనమే'



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

రాష్ట్రంలో రాబోతున్నది తెలుగుదేశం - జనసేన కూటమి ప్రభంజనమే అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. తాజా సర్వేలు కూడా అదే మాట స్పష్టం చేస్తున్నాయని, జగన్ ఓటమిని ముందే ఖరారు చేస్తున్న మరో సంకేతమిది అ న్నారు. ఇప్పటికే ప్రజలు నిర్ణ యించుకున్న విష యమే ఇండియా టుడే సర్వేలో మరోసాలి తేటతెల్లమైంది అన్నా రు. ఇటీవల మూడ్ ఆఫ్ ది నేషన్ పేరుతో ఇండియా టుడే నిర్వహిం చిన సర్వేలో తెలుగుదేశం - జన సేన కూటమికి 17, వైకాపాకు ఎనిమిదే ఎంపీ సీట్లు వస్తాయని తేలడం ఇకపై జరగబోయేదేంటో చెప్పకనే చెప్పినట్లైం దన్నారు ప్రత్తిపాటి. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో మాట్లాడా తూ. ప్రజల జీవితాల్ని దుర్భరంగా మార్చిన ధరలమంటపై నా ఆందో ళన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. ఒకవైపు విధ్వంసం, మరోవైపు అరాచకం తప్ప పాలన తెలియని జగన్ రాష్ట్రాన్ని అన్నివిధాల నాశ నం చేశారని, అభివృద్ధిలో పాతా ళానికి పడేసి, ధరల మంటలో దేశంలో నెంబర్-1 స్థానంలో నిలి పారు అని ఎద్దేవా చేశారు. సంక్షే మం పేరిట బటన్ నొక్కు తున్నా అని డ్రామాలడూతు రూపాయి ఇచ్చి పదిరూపాయలు కొట్టేస్తూ అన్నివర్గాల ప్రజల్ని రోడ్లపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిదేళ్ల జగన్ పాలన ఎలా ఉందో షాక్ కొడుతున్న కరెంటు బిల్లు, మంట పుట్టిస్తున్న పెట్రోల్, డీజిల్ ధరలు, వాతలు తేలేలా చేస్తున్న మున్సిపల్ పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలే తార్కాణమన్నారు ప్రత్తిపాటి. అందరి భవిష్య త్ బావుండాలంటే రానున్న ఎన్నిక ల్లో ప్రజలంతా తెదేపాకు మద్దతు తెలపాలని ప్రత్తిపాటి కోరారు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా షేక్ షబ్బీర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



చిలకలూరిపేట: మేజర్ న్యూస్

చిలకలూరిపేట పట్టణం 14 వ వార్డు కి చెందిన టీడీపీ కార్యకర్త షేక్ షబ్బీర్ ప్రమాదవశాత్తూ గాయ పడగ వారి కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా 10,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ,14 వార్డు ప్రెసిడెంట్ యూనిట్ ఇన్చార్జి బీడింగ్ కరీము ల్లా,క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా కరీము ల్లా,సయ్యద్ రఫీ ,షేక్ సాయి బాబు, బారిసైదా ,షేక్ ముస్తఫా, మౌలాలి ,నజీర్ , షేక్ మస్తాన్వలి , పోతారం సుభాని , షేక్ సర్దార్ మైనార్టీ సెల్ సెక్రెటరీ షేక్ బాజ, 13 వ వార్డు ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ రహీం, వార్డు ఇంఛార్జి షేక్ బషీరున్, షేక్ కరిమున్, బాజీ ఖాదర్ సీనియర్ నాయకులు,అత్తర్ మీర్స, కువైట్ సుభాని, మొహమ్మద్, పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించగలరు.

చిలకలూరిపేట రూరల్, నాదెండ్ల, నరసరావుపేట రూరల్, నరసరావుపేట క్రైం, బెల్లంకొండ, ముప్పాళ్ళ, అచ్చంపేట, క్రోసూరు, అమరావతి, రొంపిచర్ల, నకరికల్లు

బి.నరసింహారావు, బ్యూరో ఇన్‌చార్జి

సెల్ : 98499 96624